దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎసిపి రవీందర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లి చౌరస్తాలో హనుమాన్ దేవాలయంలో దసరా ఉత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లను ఎసిపి రవీందర్ రెడ్డి, త్రీటౌన్ సిఐ విద్యాసాగర్‌తోకలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రంగధాంపల్లి చౌరస్తా హనుమాన్ దేవాలయం,నర్సాపూర్ శివారులోని హనుమాన్ దేవాలయం, సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్ చౌరస్తా హనుమాన్ దేవాలయం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దసరా సందర్భంగా దేవాలయాలకు వచ్చే ప్రజలు రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ దాటాల్సి ఉన్నందున అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్డు దాటాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తులు, ప్రజలు పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ఆనందోత్సవాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వంగ రేణుకతిరుమల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

దళితులు ఓట్లకేనా.... పోటీకి అర్హులు కారా?..

కలెక్టర్‌కు కొత్త లింగాయిపల్లి దళితుల మొర..

పాపన్నపేట, సెప్టెంబర్ 30. ప్రభాతవార్త : గ్రామంలో 20శాతం దళిత ఓటర్లు ఉన్నప్పటికీ ఒక్క వార్డు కేటాయించకుండా నాలుగు వార్డులు అన్‌రిజర్వ్‌డ్, మరో నాలుగు వార్డులు బీసీలకు కేటాయించి దళితులు కొత్తలింగాయిపల్లి గ్రామంలో లేరా లేక దళితులు ఓటువేసేందుకే గాని పోటీకి అర్హులు కారా? అని గ్రామ దళితులు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఎన్నికల రిజర్వేషన్‌లో తమకు జరిగిన అన్యాయం గురించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన వినయ్ కిషోర్ మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థ ప్రారంభం నాటి నుంచి నేటి వరకు మా గ్రామానికి ఒక్కసారి సర్పంచ్ పదవి రిజర్వేషన్ కాలేదన్నారు. ప్రతిసారి ఒకటి లేదా రెండు వార్డులను దళిత సామజిక వర్గానికి కేటాయించడం ఆనవాయితీగా వస్తుందని కానీ ఈసారి ఉన్న ఎనిమిది వార్డులలో ఒక్క వార్డును దళితులకు కేటాయిం చకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్తగా సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోగా ఉన్న వార్డ్ మెంబర్లు కేటాయిం చకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతి, అమృతి, సామేల్, దేవదానం, రాములు పాల్గొన్నారు.

సింగూరు ప్రాజెక్టు

పరవళ్లు తొక్కుతున్న సింగూరు

పుల్‌కల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలతోపాటు సంగారెడ్డిజిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో సింగూరు ప్రాజెక్టు పరవళ్లు తొక్కుతోంది. ప్రాజెక్టు నీటి మట్టం 521.135లకుగాను 523.600 మీటర్లు, ప్రాజెక్టు సామర్థ్యం 18.675 టీఎంసిలకుగాను 29.917 టీఎంసిలు, ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 116 599 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 106719 క్యూసెక్కులుగా నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ఉదృతిని స్పిల్ వే ద్వారా 104852 క్యూసెక్కులు, జెన్‌కో ద్వారా 1207 క్యూసెక్కులు, సింగూరు ఎడమ కాలువ ద్వారా 120 క్యూసెక్కుల, హెచ్‌ఎండబ్ల్యూఎస్ ద్వారా 80 క్యూసెక్కులు, 390 క్యూసెక్కులు ఆవిరి అవుతున్నట్లు ప్రాజెక్టు రికార్డులు దృవీకరిస్తున్నాయి.

మంజీర బ్యాక్ వాటర్‌తో గ్రామాల్లోకి వరద నీరు

సింగూరు పరివాహక ప్రాంత గ్రామాలను సందర్శించిన అధికారులు

న్యాల్‌కల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

మంజీర బ్యాక్ వాటర్‌తో గ్రామాల్లోని వరద నీరు చేరుకున్న గ్రామాలను మంగళవారం అధికారులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు, మండల పరిధిలోని హుసేన్‌నగర్, చీకూర్తి గ్రామాల ప్రజలు మంజీర బ్యాక్ వాటర్‌తో ప్రతిసారి అవస్థలు పడుతూనే ఉంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మంజీర పరివాహన ప్రాంత గ్రామాలైన హుస్సేన్ నగర్, చీకూర్తి గ్రామాల్లోకి వరద నీరు చేరుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలు పాట్లు పడాల్సి వచ్చింది. గ్రామాల్లోకి వరద నీరు చేరుకోవడంతో ప్రజలు పరేషాన్ అవుతున్నట్లు తెలుసుకున్న డిప్యూటీ తహసీల్దారన రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్‌రావు, ఎస్ఐ దోమ సుజిత్‌లు గ్రామాలకు చేరుకుని పరిస్థితిని ప్రజలు అడిగి తెలుసుకున్నారు. చీకూర్తిలో మూడు కుటుంబాల సభ్యులకు పంచాయితీ, తదిరత సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి పేర్కొన్నారు. వరదల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

మహా గౌరీదేవి రూపంలో దుర్గమ్మ

అమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మా, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి దంపతులు

పాపన్నపేట, సెప్టెంబర్ 30. ప్రభాతవార్త : అమ్మల గన్నా అమ్మ మూడుపూటల మూలపుటమ్మ సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజైన మంగళవారం అష్టమిని పురస్కరించుకొని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవి మహా గౌరీ (ఎరుపు రంగు పట్టువస్త్రాలతో)శ్రీ దుర్గాదేవి అవతారంలో దగదగలడుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని సైతం మహా గౌరీ దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గోకుల్ షెడ్‌లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ విగ్రహాన్ని మహా గౌరీ(శ్రీదుర్గాదేవి) ఎరుపురంగు పట్టువస్త్రాలతో, గణపతి పూజతో ప్రత్యేక పూజలు నిర్వహించగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని మహాగౌరీరూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ముందుగా రాజగోపురం ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని గోకుల్ షెడ్ లో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని మహా గౌరీ దేవి రూపంలో దర్శనమిచ్చిన వన దుర్గ భవాని మాతను దర్శించుకుని తరించిపోయారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పద్మా, శేరీ సుభాష్ రెడ్డి

రాష్ట్రంలో ఎల్లప్పుడూ వర్షాలు బాగా పడుతూ పంటలు సమృద్ధిగా పండి రాష్ట్రము రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వెల్లడించారు. దుర్గామాత కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు వారు తెలిపారు.వారి వెంట పాపన్నపేట సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రావు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,గంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఘు, మనోహర్ ,మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా....

నేడు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజైన బుదవారం నవమిని పురస్కరించుకొని శ్రీ మహిషాసుర మర్ధిని దేవి (సిద్ధిరాత్రి) దేవిగా(మెరూన్ రంగు పట్టువస్త్రాలతో) త్రిశూలం చేత బూని దర్శన మివ్వనున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారినీ దర్శించుకొని అమ్మవారి కృపకు కృపార్థులు కాగలరని కోరారు.


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న శేరిసుభాష్‌రెడ్డి దంపతులు

స్థానిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ఎన్నికలకమిషన్ మార్గదర్శలకు అనుగుణంగా జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు పక్బంధిగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. కలెక్టరేట్‌లో ఆమె మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జడ్పీ సీఈఓ రమేష్, అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశల్కర్, డిపివో దేవకీదేవితో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎంపిటిసి 230, జడ్పీటిసి 26 స్థానాలకు 2 విడతలుగా, 508 పంచాయతీల సర్పంచ్, 4508వార్డులకు 3 విడతులుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకుగానూ 92 మంది జోన్ ఆఫీసర్స్, 26 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 16 జిల్లా నోడల్ అధికారులు, 26 ఎంసిసి బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు

జిల్లాలో మూడు విడతుల్లో గ్రామ పంచాయతీ, వార్డు సభ్యులు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. మొదట విడతలో దౌల్తాబాద్, రాయపోల్, గజ్వేల్, జగదేవపూర్, మర్కుక్, ములుగు, వర్గల్ మండలాల్లోని 163 గ్రామ పంచాయతీలు,1432 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రెండో విడతలో చిన్నకోడూరు, దుబ్బాక,మిరుదొడ్డి, నంగునూర్, నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్,తొగుట, బెజ్జంకి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాలలోని 182 గ్రామ పంచాయతీలు, 1644 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడో విడతలో అక్కన్నపేట, చేర్యాల, దూల్‌మిట్ట, హుస్నాబాద్, కోహెడ, కొమురవెల్లి, కొండపాక, కుకునూర్‌పల్లి, మద్దూరు మండలాల్లోని 163 గ్రామ పంచాయతీలు, 1432 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

రెండు విడతల్లో ఎంపిటిసిలు, జడ్పీటిసిలు

రెండు విడతల్లో ఎంపిటిసి, జడ్పీటిసిలు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదట విడతలో సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట, చిన్నకోడూరు, నంగునూర్, దుబ్బాక, అక్బర్‌పేట-భూంపల్లి, తొగుట, దౌల్తాబాద్ మద్దూరు, దూల్‌మిట్ట, కొమురవెల్లి, చేర్యాల, రాయపోల్ మండలాల్లోని 125 ఎంపిటిసి, 15 జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రెండో విడతలో గజ్వేల్, హుస్నాబాద్, కొండపాక, కుకునూర్‌పల్లి, జగదేవపూర్, వర్గల్, ములుగు, అక్కన్నపేట, బెజ్జంకి, కోహెడ మండలాల్లోని 105 ఎంపిటిసి, 11 జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబరు 11న సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ పట్టణాల్లో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

కాంగ్రెస్ సర్కార్ బాకీ కార్డులను పంపిణీ చేయాలి

బాకీ కార్డు స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్రహ్మాస్తంలా పని చేస్తుంది.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

కాంగ్రెస్ సర్కార్ బాకీ కార్డులను ఈనెల 1న నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ సర్కార్ బాకీ కార్డులను విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఏం బాకీ పడింది.. ఒక్కొక్క మహిళకు, రైతుకు ఎంత బాకీ పడిందో తెలిసేలా బాకీకార్డులను విడుదల చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు ఏ ఒక్క వర్గానికి ఒరగబెట్టిందేమిలేదని, అన్నివర్గాలకు అన్యాయమే చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ సర్కారు ప్రతి రైతుకు రూ.75 వేలు రైతుబంధు, ప్రతి మహిళకు రూ.44 వేల బాకీ ఉందని తెలిపారు. ఊరూరా బెల్టుషాపులు మైక్రోబ్రూవరీలు పెట్టి తాగుబోతుల తెలంగాణగా సిఎం రేవంత్‌రెడ్డి మార్చాడని మండిపడ్డారు.కాంగ్రెస్ సర్కారు ప్రతి ఇంటికి ఎంత బాకీ ఉందో ఇంటింటికి వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసాలను, పాలనను ఎండగట్టేలా ప్రతి ఇంట్లో చర్చ జరగాలన్నారు. అబద్దపు హామీలతో నమ్మించి కాంగ్రెస్ సర్కారు గొంతు కోస్తుందని వివరించారు. గ్యారెంటీలకు టాటా చెప్పి లంకె బిందెల వేటలో సిఎం రేవంత్‌రెడ్డి పడ్డాడని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేయడంతోనే బాకీ కార్డును విడుదల చేశామని తెలిపారు. బాకీ కార్డు స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్రహ్మాస్తంలా పని చేస్తుందన్నారు.కెసిఆర్ ఉండగా ఎట్లుండే తెలంగాణ రేవంత్ రెడ్డి పాలనలో ఎట్లయింది తెలంగాణ అని ప్రజలకు వివరించాలన్నారు. ఢిల్లీకి మూటలు కట్టడానికి.. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకోవడానికి...బీహార్ ఎన్నికలకు పంపించడానికి పైసలు ఉన్నాయి గానీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడానికి పైసలు లేవన్నారు.బిఆర్ఎస్ సర్కారు హయాంలో 10 ఏళ్లు కెసిఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు దగా, మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, గుండు భూపేష్, కొండం సంపత్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి,సాయిరాం, రాజనర్సు, సారయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేస్తున్న హరీష్‌రావు

నెల రోజులు జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

-జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అక్టోబరు 1వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లికన సమావేశాలు నిర్వహించకూడదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రజలు పోలీసులకు తమ వంతు సహకరించాలని ఎస్‌పి సూచించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ...

సంగారెడ్డి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా సాయుధ పోలీసు కార్యాలయంలో మంగళవారం దుర్గాష్టమి పర్వదినాన్ని పురష్కరించుకుని జిల్లా ఎస్‌పి ఆయుధ పూజలు నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణల, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతులు కావాలని పూజలో వేడుకున్నట్లు ఎస్‌పి పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి అదనపు ఎస్పీ రఘునందర్‌రావు, డిఎస్‌పి సత్తయ్యగౌడ్, ఎఆర్ డిఎస్‌పి నరేందర్, ఆర్ఐలు రామరావ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, డానియెల్, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై నేతల డైలమా

* అందరి అంచనాలు తలకిందులు
* మొదటిశ్రేణి నాయకుల ఉక్కిరి బిక్కిరి
* రాజకీయ భవితవ్యం తలకిందులు

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

సర్పంచ్, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన రిజర్వేషన్లపై రాజకీయ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈసారి ఎంపీపీ లేదా జెడ్పిటిసి, సర్పంచ్ స్థానాల్లో పోటీచేసి గెలుస్తామని నిన్న మొన్నటి వరకు ధీమాగా ఉన్న నాయకులకు ఈ రిజర్వేషన్లు మింగుడు పడడం లేదు. పదవులు చేపడతామని భావించిన నాయకుల భవిష్యత్తును రిజర్వేషన్ల అంశం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అంతే కాకుండా ఆయా మండలాల్లో జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచుల స్థానాల రిజర్వేషన్లు తారుమారై ఎస్సీలకు, బీసీలకు మహిళలకు రావడంతో మొదటి శ్రేణి నాయకులు రిజర్వేషన్ల ప్రకటనతో తీవ్ర అసహనంతో ఉన్నారు. ఆశావహులకు రిజర్వేషన్లు వ్యతిరేకంగా రావడంతో తలలు పట్టుకుంటున్నారు. ప్రధాన పార్టీలుగా మండలంలో ఉన్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల తరఫున ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసేవాళ్లు అధిష్టాన పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు తమవంతుగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. మండలంలో గతంలో 29 గ్రామపంచాయతీలుండగా కొత్తగా 2 గ్రామ పంచాయతీలను చేర్చడంతో వాటిసంఖ్య 31కి చేరింది. ప్రధానంగా చిన్నశంకరంపేట పట్టణం, ఖాజాపూర్, చందంపేట గ్రామాలలో పోటీ రసవత్తరంగా ఉంటుంది. ఇప్పటికే సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటి చేయాలకునే అభ్యర్థులు కుల సంఘాల పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అలాగే ఈసారి యువత పెద్ద ఎత్తున పోటికి సిద్దమవుతుండటం విశేషం. అలాగే కొన్ని స్థానాలు మహిళలకు రావడంతో పోటీకి కొంత మంది వెనుకడుగు వేస్తున్నారు. మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలు ఉండగా బిసి జనరల్ 2, బిసి మహిళ 3, ఓసి జనరల్ 3, ఎస్సీ మహిళ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్టీ మహిళ 1, ఎస్టీ జనరల్ 1, సర్పంచులు 31 ఉండగా బిసి మహిళ 5, బిసి జనరల్ 6, ఎస్సీ మహిళ 2, ఎస్సీజనరల్ 3, ఓసి మహిళ 4, ఓసి జనరల్ 5, ఎస్టీ మహిళ 2, ఎస్టీ జనరల్ 4గా రిజర్వు అయ్యాయి. మండలంలో మొత్తం వార్డుల సంఖ్య 264 ఉండగా, ఓటర్ల సంఖ్య 31, 565గా ఉంది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ స్థానిక సంస్థల ఎన్నికలకు అడ్డుపడొచ్చనే భావన అందరిలో ఉంది.

ఎన్నికల నిర్వహణ ఒక ఎత్తయితే... రిజర్వేషన్ల ప్రక్రియ ఆశావహులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఎన్నికల్లో పోటీచేయాలనుకున్న నేతలకు మారిన రిజర్వేషన్లు వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని భావిస్తున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఎన్నికలను వాయిదా వేయ డంతో రిజర్వేషన్ల ప్రక్రియ తిరిగి మారనుందనే ఆశ తో పోటి చేయాలనుకున్న అభ్యర్థులు ఉన్నారు.

ఇప్పటినుంచే ఎన్నికల్లో ఖర్చు చేయాలా... వద్దా... డైలామాలో అభ్యర్థులు...

ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలచేయడంతో పోటీచేసే అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టు తీర్పుతో ముడిపడి ఉండటంతో పండగపూట ఓటర్లను అభ్యర్థులు తమవైపునకు తిప్పుకునేందుకు ఖర్చు పెట్టాల వద్దా అనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నారు. ఖర్చు పెట్టాకా తీర్పు వ్యతిరేకంగా వస్తే ఎలా అని వారు ఆలోచిస్తున్నారు.ఏదిఏమైనప్పటికి కోర్టు తీర్పు తరువాతే అన్ని అంశాలపై స్పష్టత రానుంది.

బాసరలోని సరస్వతి అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి

బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్

నర్సాపూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తూర్త:

తెలంగాణలోని నిర్మల్ జిల్లా గోదావరి నది తీరాన ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో చదువుల తల్లిగా కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని మంగళవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మెదక్‌జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయి రెడ్డి లు బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయి రెడ్డి లను శ్రీసరస్వతి అమ్మవారి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి ఆ:ఈకవదించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె జయ శ్రీ, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, చంద్రం కృష్ణ గౌడ్, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, కూర్మ లక్ష్మణ్, కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రావు, జంగం వెంకటేష్, శివరామ్‌గౌడ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

మంజీరాలో దూకి గల్లంతైన యువకుడు

-రెస్క్యూ బృందాల గాలింపు

చౌటకూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మంజీర నదిలో దూకి యువకుడు గల్లంతైన సంఘటన మంగళవారం మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జోగిపేట పట్టణానికి చెందిన అల్లె లోకచంద్ర(31) కిలంకార్ యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. లోకచంద్ర మంగళవారం ఇంటి నుంచి స్విఫ్ట్ కారు(ఎపి 09 బిఎన్ 3148)లో బయలుదేరి వెళ్లాడు. శివంపేట వంతెన వద్ద కారులో నుంచి దిగి నదిలో దూకినట్లు ఎహెచసఏఐ సీసీ కెమెరాలలో రికార్డు అయింది. విషయం తెలుసుకున్న ప్రజలు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ విశ్వజన్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ బృందానికి పిలిపించి గాలింపు చర్యలు ప్రారంభించారు. చీకటిపడటంతో గాలింపును ఆపేశారు. గల్లంతైన లోకచంద్రకు భార్య ప్రియ, రెండేళ్ల పాప ఉన్నారు. ఇదిలా ఉండగా ఆగస్టు 29న శివంపేట గ్రామానికి చెందిన బడంపేట మల్లా గౌడ్(45) మద్యం మత్తులో ఇదే ప్రాంతంలో నదిలో దూకి గల్లంతయిన విషయం పాఠకులకు విధితమే.

నర్సాపూర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రంజిత్‌కుమార్

నర్సాపూర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన నర్సాపూర్‌లోని పెద్దమ్మకాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రంజిత్‌కుమార్ రెడ్డి కథనం ప్రకారం... నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన పెద్ది సురేష్ నర్సాపూర్ లోని పెద్దమ్మ కాలనీలో నివాసముంటున్నాడని తెలిపారు. ఈక్రమంలో బతుకమ్మ పండగ ఉందని ఇంటికి తాళంవేసి సొంత గ్రామం చిప్పల్ తుర్తికి వెళ్లినట్లు తెలిపారు. ఇదే అదనుచ

డివిజన్‌ను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నా

-సిసి రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన

అత్తాపూర్ సెప్టెంబరు30,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ డివిజన్‌ను దశల వారీగా అభివృద్ధి చేస్తూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్‌లోని శివరాంపల్లి శ్యామలా నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానికులతో కలిసి కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకువెళ్లాన్నానని అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఏనాడు లేని విధంగా నా హయాంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.సిసి రోడ్డు నిర్మాణ పనులో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

పంప్‌హౌజ్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే

కంటోన్మెంట్ బాలంరాయి నూతన పంప్‌ల నిర్మాణం పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఏర్పాటు చేసిన పంప్‌హౌజ్ నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. మంగళవారం బాలంరాయి,బోయిన్‌పల్లిలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మంచినీటి పంప్‌సంపుల నిర్మాణం పనులను బోర్డు వాటర్స్ వర్క్సు సూపరిండెంట్ రాజ్‌కుమార్, ఏఈ శేషాంక్‌లతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలంరాయిలో 6 లక్షలు, బోయిన్‌పల్లిలో 2 లక్షల గ్యానన్ల సామార్థ్యంతో రూ.5.20 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నామన్నారు.

బిసి కార్మిక శాఖ అధ్యక్షుడుగా చెరుకు మణికంఠ

ఆర్.కృష్ణయ్య నుంచి బిసి కార్మిక శాఖ అధ్యక్షుడుగా నియామక పత్రం అందుకుంటున్న చెరుకు మణికంఠ చిత్రంలో గుజ్జ సత్యం తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త

తెలంగాణ బీసీ అసోసియేషన్ రాష్ట్ర కార్మిక అధ్యక్షుడిగా చెరుకు మణికంఠ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ధృవీకరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్యను శాలువతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకున్న అనంతరం చెరుకు మణికంఠ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కార్మిక శాఖ అధ్యక్షుడు నియమించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర కార్మిక అధ్యక్షునిగా నియమించినందుకు కార్మికులందరికీ ఏ ఇబ్బంది వచ్చినా అన్ని రకాల ముందుండి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తదితరులు పాల్గొన్నారు.

టీమ్ జగన్నాథ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు

కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డిని సన్మానిస్తున్న టీమ్ జగన్నాథ సంస్థ నిర్వాహకులు

హైదరాబాద్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త

టీం జగన్నాత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్ నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా జరిగిన జాగరహన్ (భజన) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పద్మావెంకటరెడ్డిని ఘనంగా సత్కరించారు.

వెంకటేశ్వరుడికి ముత్యాల పందిరి వాహన సేవ

ముత్యాల పందిరి సేవలో స్వామివారి పల్లకి మోస్తున్న భక్తులు

జూబ్లీహిల్స్, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉన్న భ్రమరాంబిక దేవి మంగళవారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో దుర్గాదేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మరోవైపు ఆలయంలో కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి ముత్యాల పందిరి వాహన సేవను నిర్వహించారు. స్వామివారిని పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్‌తోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

4వ వార్డు హరిజన బస్తీలో దేవీ శరన్నవ రాత్రివేడుకల్లో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేత గజ్జెలనాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మద తదితరులు

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి దుర్గమాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న హన్మంత్‌రెడ్డి

శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మ వారు.

బజార్ ఘాట్ లోని సార్వజనిక శ్రద్ధేయ దుర్గాపూజ బిఆర్ఎస్ నాంపల్లి నాయకుడు ఆనంద్ కుమార్ గౌడ్, రామిరెడ్డి, భూషణ్ రావు, భరద్వాజ్, రవీందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో శ్రీ దుర్గాదేవిగా దివ్యదర్శనమిచ్చిన పార్వతీదేవి అమ్మవారు

ఆల్విన్ కాలనీలో స్థానిక బిజెపి నాయకులు శ్రీనాథ్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న డాక్టర్ కొరడాల నరేష్ దంపతులు

మూసాపేట్ యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ మండపం వద్ద పూజలు చేసిన చంద్రకాంత్...



చిక్కడపల్లిలో హనుమాన్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో పూజలు నిర్వహిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు

నగరంలో ఘనంగా కొన్నసాగుతున్న దేవినవరాత్రి ఉత్సవాలు

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ : ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ అని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి సనత్ నగర్‌లోని 7 టెంపుల్ అవరణలో, బికెగూడలోని బతుకమమన చౌరస్తాలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు తలసాని ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ నేడు అఖంతరాలు దాటి విశ్వ వ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట,పాటలతో 9 రోజుల పాటు మహిళలు ఎంతో గొప్పగా జరుపుకున పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసిఆర్ రాష్ట్ర పండుగగా నప్రకటించి అధికారికంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పోరేటర్ కొలను లక్ష్మి, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్,

బికెగూడ బతుకమ్మ చౌరస్తాలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తలసాని తదితరులు

అమీర్‌పేట్ డివిజన్ల అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి,హన్మంతరావ్, పుష్పలత, పద్మ,రుక్మిణి, సీనియర్ అశోక్ యాదవ్, నప్రవీణ్‌రెడ్డి, కొలను భూపాల్‌రెడ్డి, రాజేశ్ ముదిరాజ్, పీయూ షు గుప్త, సీనియర్ సిటిజన్ పార్థసారథి, గుడిగే శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, ఆకులరాజు, నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట విమానాశ్రయంలో ముగిసిన హిందీ పక్షోత్సవాలు

బేగంపేట సెప్టెంబరు 30,ప్రభాతవార్త

సెప్టెంబరు 14న రాజ్యాంగ పరిషత్ హిందీకి అధికార భాష హోదా కల్పించిందని,బేగంపేట విమానాశ్రయంలో ముగిసిన హిందీ పక్షోత్సవాలలోఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఇంచార్జి అచింత కుమార దత్త్ అన్నారు.బేగంపేట విమానాశ్రయంలో సెప్టెంబరు 14నుంచి 29వరకు హిందీ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ మంగళవారం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఇంచార్జి అచింత కుమార్ దత్త్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14వ తేదీని హిందీ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.జాతీయ సమైఖ్యత,సమగ్రతను చెక్కుచెదరకుండా ఉంచడంలో హిందీ కృషి ప్రశంసనీయమని అన్నారు.ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమాని అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిధ్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ భగవాన్

,హిందీ ముగింపు పక్షోత్సవాలలో పాల్గొన్న అచింత కుమార దత్త్ తదితరులు.

గవ్వాడే హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో హిందీ ప్రభావం పెరుగుతుందని,నేడు ప్రపంచ దేశాలన్నీ భారత్ కు చేరవయ్యే పోటీలో ఉన్నాయని ,అలాంటి పరిస్థితుల్లో హిందీ బాటలు వేస్తుందని చెప్పారు.విమానాశ్రయంలో కొనసాగుతున్న అధికార భాషా పనులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అవార్డు విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రధానం చేసారు.కార్యక్రమంలో ఏటీసీ జనరల్ మేనేజర్ గోపకుమార్,ప్రస్సిల్లా ప్రియా, అపూర్వ జైన్,శుక్లా ఉపేంద్రకుమార్,నీతా సురేష్,పాల్గొన్నారు.

జలమండలిలో ఐఎన్‌యుసి దసరా వేడుకలు

హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త

కార్మికుల శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా అని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హెచ్ఏండబ్ల్యూఎస్ ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ ఛైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి అన్నారు. దసరా,బతుకమ్మ వేడుకల సందర్భంగా హెచ్ఏండబ్ల్యూఎస్ ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని జలమండలి వివిధ సెక్షన్లలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు మొగుళ్ళ రాజిరెడ్డి తోపాటు టిజెఈయు ప్రెసిడెంట్ సి.సతీష్ కుమార్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొని జలమండలి ఉద్యోగులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభ్యు న్నతి, ఆరోగ్యం, సంతోషకరమైన జీవనం కోసం అమ్మవారిని ప్రార్థించారు. జలమండలి ఉద్యోగులతో కలిసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందడం గర్వకారణం అని,భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యతతో తమ సమస్యల పరిష్కరానికి ఆనందంగా ముందుకు సాగుదామని ఆకాంక్షించారు.కార్మికులు తమ ఆయుధాలు, పనిముట్లు ఆలయానికి తీసుకువెళ్లి పూజించడం

జలమండలి వివిధ సెక్షన్లలో దసరా వేడుకలు జరుపుకుంటున్న ఐన్‌టియుసి ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, చిత్రంలో సి.సతీష్‌కుమార్ తదితరులు

ద్వారా విజ్ఞాలు, ప్రమాదాలు తొలగిపోయేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. అందుకే విజయదశమి రోజున అనేకమంది కార్మికులు ఆయుధాలను, పనిముట్లను పూజిస్తారని, కార్మికుల శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో జేఏసీ నేతలు ఆలీ, శ్రవణ్ కుమార్,ఎండీ జాంగిర్, రాఘవేంద్ర రాజ్, బి.దేవేందర్, ఈ.చంద్రశేఖర్, ఎం.రాజా, లక్ష్మణ్ యాదవ్, హాసిం, నరసింహారెడ్డి, బి.రాంచేందర్, గౌస్ పాషా, మొగులయ్య, అనిల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాంస్కృతిక వారధిగా బతుకమ్మ

-రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

బతుకమ్మ ఆట పాటలతో సందడి చేస్తున్న యువ మహిళామణులు, చిన్నారులు

రవీంద్రభారతి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : ప్రతీ సంవత్సరం మహిళలు ప్రకృతినే అమ్మవారిగా రంగురంగు పూలతో అందంగా అమర్చి ఆట పాటలతో సమూహంగా దేశవిదేశాల్లో జరుపుకునే బతుకమ్మ అంతర్జాతీయంగా సాంస్కృతిక వారధిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ పర్యాటకశాఖ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సహకారంతో ఇండియన్ అసోసియేషన్ విదేశాల్లోని బెర్న్, స్విడ్జర్లాండ్‌లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమానికి అంతర్జాల వేదికగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేదికలో బెర్న్ నగరంతోపాటు జెనీవా, జూరిచ్, లౌసానే తదితర నగరాలు, జర్మనీలో నివసించే తెలుగు వారితోపాటు మిగతా భారతీయులు, ఆయా దేశాల యువతులు పెద్దసంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో సంప్రదాయ ఆహార్యాలతో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలను మధురంగా ఆలపిస్తూ నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఇండియన్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజ్‌సింగ్, కార్యదర్శి వేదాంతం కిరణ్, భావిగడ్డ బ్రహ్మనందరెడ్డిలు పర్యవేక్షించారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి

-ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని

మహబూబ్ ఫంక్షన్ హాల్లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి.

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త : తెలంగాణ సంప్రదాయాలను బావితరాలకు అందించే విధంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు. యూసుఫ్‌గూడ మహ్మాద్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించగా మల్లు నందిని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలంతా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో హోమం పూర్తి

: ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి

హోమంలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విజయదశమి మహోత్సవంలో భాగంగా శ్రీ దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో తొమ్మిదవ రోజు హోమం పూర్తి చేసుకోవడం జరిగింది. మంగళవారం శ్రీ దుర్గ మాత దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ పాదా నివారణ కలుగునని, అన్నింట విజయం లభించునని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు ప్రజలుకు సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ బాధా నివారణ కలగాలని, అన్నింట విజయం లభించాలని కోరుతూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ దుర్గామాత దేవి పాసుపతం హోమంలో పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది. అమ్మవారి పూజా కార్యక్రమాలు ఎంతో నిష్టతో అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. అదేవిధంగా ఈరోజు భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి, కడియాల ఇందిరా, బొర్రా అశోక్, బొర్రా చందు, కొలన్ మహిపాల్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఆదిరెడ్డి, రామానాయుడు, కృష్ణ, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

అక్రమ షెడ్లను, నిర్మాణాలను తొలగించాలి

: సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్‌కి వినతిపత్రం అందజేస్తున్న పాలభిందెల శ్రీనివాస్

నిజాంపేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ షెడ్లను తొలిగించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్‌కి మంగళవారం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు వేస్తున్నారని గుర్తు చేశారు. చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారుల నిరక్ష్యం వల్ల ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని అన్నారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలిగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి పాల్గొన్నారు.

తెలంగాణ అస్థిత్వం బతుకమ్మ

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్

-పిజెఆర్ స్టేడియంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్,మహిళలు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తెలంగాణ ఆస్థిత్వానికి ప్రతీకగా బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషదాయకమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని పీజేఆర్ స్టేడియంలో హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్,శ్రీకృష్ణయూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల నుంచిపెద్దసంఖ్యలో మహిళలు హజరై బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. పూలను పూలతో పూజించే పర్వదినమే బతుకమ్మ వేడుకని, తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మవేడుకలను వాడవాడలా జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ వేడుకలను రాష్ట్ర పండుగగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఛైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి, మెట్టు సాయికుమార్,కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనల్లో వాహన చోరులు అరెస్ట్

ఫిల్మ్‌నగర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు నిందితులతోపాటు వాహనాలను స్వాధీనం చేసుకున్న సంఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేటకు చెందిన గుగులోతు రవీందర్ తన ఇంటి ముందు నిలిపి ఉంచిన పల్సర్ వాహనం కనిపించకపోవడంతో ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేసిన డిఐ జె. వెంకట్ విచారణ చేపట్టి చంద్రాయణగుట్ట సమీపంలోని బండ్ల గూడకు చెందిన ఆటో డ్రైవర్ అయిన మొహమ్మద్ నవాజ్ అలియాస్ నవాజ్ బాబా(29)ని నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో పలు దొంగతనాల కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు.

మరో సంఘటనలో..

ఆసిఫ్‌నగర్‌కు చెందిన దీపక్(28) డొమినస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా చేరాడు. ఒక ఆర్డర్‌ను ఇచ్చేందుకు ద్విచక్ర వాహనాన్ని ఇచ్చి పంపగా దీపక్ తిరిగి రాలేదు. దీంతో అనుమానించిన బాలనగర్ డొమినోస్ పిజ్జా మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన ఫిల్మ్‌నగర్ పోలీసులు దీపక్‌ను అరెస్ట్ చేసి బైకును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో మంగళహాట్‌లో మాదకద్రవ్యాల కేసులో శిక్షను అనుభవించి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

గుండె పోటుతో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి

చార్మినార్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ సిబిడిలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.అంజయ్య మృతి (50) పట్ల పలువురు విద్యుత్ ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పాతబస్తీలో గత ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్న విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య గుండె పోటుతో శనివారం మృతి చెందారు.చార్మినార్ సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్‌తో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది అంజయ్య కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. అంజ య్యకు భార్య,ఇద్దరు కొడుకులు కలరు.

ఘనంగా దుర్గామాతకు పూజలు

హైదరాబాద్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త: టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఫైనాన్స్ విభాగం లో దుర్గామాత పూజలు ఘనంగా నిర్వహించారు. టీజీ ఎస్పీడీసీఎల్ పి కృష్ణారెడ్డి(డైరెక్టర్ ఫైనాన్స్), కే సుధా మాధురి (ఫైనాన్స్) సిజిఎం కే శోభారాణి (రెవెన్యూ), జిఎం (ఫైనాన్స్) పి మంజుల, అకౌంట్ ఆఫీసర్ సంగం నాయకులు కర్ణాకర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డైరెక్టర్ ఫైనాన్సు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దుర్గ మాత ఆశీస్సులతో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభ్యున్నతిలో ముందుకు సాగాలని కోరుకున్న

మాట్లాడుతున్న సాయిరెడ్డి రాంరెడ్డి, సింగం సత్తయ్య

స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

-పార్టీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి

మర్కుక్, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని మండలంలో సత్తా చాటుతామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సింగం సత్తయ్య అన్నారు. మంగళవారం మర్కుక్‌లో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసిలుగా గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడి చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న విధివిధానాలపై ప్రజలు విసుగుచెందారని చెప్పారు. ఆ రెండు పార్టీల అభ్యర్థులకు ఎన్నికల్లో ఓటర్లు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మండలంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, సర్పంచ్ అత్యధిక స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రమేష్‌గుప్త, మల్లేశం, వైకుంఠం, శంకర్‌రెడ్డి, సత్యం, కిషోర్‌రెడ్డి, బిక్షపతి, ఎల్లేష్, కనకయ్య, రాజుతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పూల పండుగ

బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పాపన్నపేట, సెప్టెంబరు 30. ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగ మహిళలు రకరకాల పూలను పేర్చి బతుకమ్మగా తీర్చి దిద్ది గ్రామ కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మ పాటతో లయబద్ధంగా ఆడుతూ మహిళలు ఎంతో ఆనందంగా గడిపారు. అనంతరం గ్రామ చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి పూజలు చేసిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాదె చంద్రం దంపతులు

రామాయంపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :

అమ్మవారికి పూజలు చేస్తున్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాదె చంద్రం దంపతులు

రామాయంపేట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : మండలంలో దేవీ నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి మంటపాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకు న్నాయి. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మ వారిని అలంకరించి, భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం స్థానిక సీతయ్య దేవాలయంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాదె చంద్రం దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రామాయంపేట పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా, వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు మంటపాల వద్దకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తిగీతాలు,ప్రత్యేక పూజలు, హారతులు, కుంకుమ పూజలు నిర్వహిస్తూ అమ్మవారిని కొలుస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీలు, యూత్ ఆర్గనైజేషన్ల ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్ర మాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. అలాగే, ప్రతి మంటపం వద్ద రాత్రి వేళల్లో సాంస్కృతిక (కల్చరల్) కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తిపరమైన నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మహిళలు ప్రతిరోజూ మంట పాలకు వచ్చి, సాయం త్రం వేళల్లో దీపాలు వెలిగించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సవాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ ఉత్సవాలు అక్టోబర్ 2వ తేదీన జరగనున్న దసరా పండుగతో ముగియనున్నాయి. దసరారోజున అమ్మవారిని ప్రత్యేక రూపంలో అలంకరించి, ఘనంగా నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

కుక్కునూరులో...

కుక్కునూరులో నవరాత్రి ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : మండలంలోని కుకునూరు గ్రామంలో ఏర్పాటుచేసిన నవ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ నాయకుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరునట్లు వారు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తామని వారన్నారు. రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని అందుకు ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్. శేఖ గౌడ్. హనుమేష్. వెంకట్ రెడ్డి. నరసింహారెడ్డి. మల్లేశం. కృష్ణ. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్2కు ఎంపికైన ప్రభాకర్

అక్కన్నపేట, సెప్టెంబరు 30,ప్రభాతవార్త :

అక్కన్నపేట మండలంలోని హతీరంఅంబానాయక్ తండాకు చెందిన మూడపత్ ప్రభాకర్ గ్రూప్2కు ఎంపికయ్యాడు.ప్రస్తుతం హుస్నాబాద్ ఎమ్మెర్వో కార్యాలయంలో జూనియర్ అసిస్టేంట్‌గా పని చేస్తున్నా ప్రభాకర్ పంచాయతి కార్యదర్శిగా,రైల్వే గ్రూప్ డి,సివిల్ కానిస్టేబుల్‌గా,జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసిన ప్రభాకర్,తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్2 ఫలితాలలో టెక్స్టైల్ డెవలప్మెంట్ ఆఫిసర్‌గా 5వ ఉద్యోగంగా ఎంపిక కావడం పట్లా తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : ఎమ్మెల్యే

సంగారెడ్డి, సెప్టెంబరు 30(ప్రభాతవార్త): సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి, కొత్తగడి అమర్నాథ్, మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ మండలంలోని జెడ్పిటిసి ఎంపీటిసి పీఠాలను కైవసం చేసుకుని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కానుకగా గులాబీ జెండాను రెపరెపలాడించేలా చేయాలని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ప్రభుత్వం రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు యూరియా కొరత లేకుండా ఆటో డ్రైవర్ కి డబ్బులు ఇచ్చి పంపిస్తే రైతుల వద్దకు యూరియాను తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కిందన్నారు మళ్ళీ అలాంటి రోజులు రావాలంటే గులాబీ జెండా మండలంలో ఎగురవేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ము ఖిం,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జడ్పిటిసి సభ్యులు పద్మావతి పాండురంగం, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎండి రుక్ముద్దీన్, మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి రాందాస్, శ్యాంరావ్, ప్రకాశం, డాక్టర్ శ్రీహరి, జైరాం, ప్రభుదాస్, ప్రేమానందం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన బిసి సంఘం నాయకులు

ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన అరుణ్, అశోక్‌గౌడ్ గురుస్వామి

ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన కమిటీ

నర్సాపూర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: నర్సాపూర్ శివారులోని హైద రాబాద్ జాతీయ రహదార్దిలోని పందివాగువద్ద అటవీ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా ఈ ఆలయాన్ని అయ్యప్ప సీనియర్ గురుస్వామి అరుణ్ గురుస్వామి అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు అశోక్ గౌడ్ గురుస్వామి తో కలిసి శిష్యులు మరియు వేద పండితులు ఆలయాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఈ ఆలయ నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు అదేవిధంగా ఈ ఆలయ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అతి త్వరలో అయ్యప్ప స్వామి విగ్ర ప్రతిష్ట ప్రారంభం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు అశోక్ గౌడ్ గురుస్వామి. ఈసందర్భంగా గురుస్వామి ఆలయ నిర్మాణ పనులు తదితర విషయాలను తెలిపారు. అంతేగాక పలు సూచనలు, సలహాలను ఇఆవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అశోక్ గౌడ్ గురుస్వామి తో పాటు గోపాల్ గురుస్వామి, రమేష్ గౌడ్, రాములు గురు స్వాములు ,గోపాల్ రెడ్డి స్వాములు తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ

చౌటకూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు సుల్తాన్‌పూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ (33/11 కెవి సబ్ స్టేషన్)లలో మంగళవారం దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయుధ పూజలు నిర్వహించారు. జోగిపేట డివిజన్ ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాస్, ఏడీఈ శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చౌటకూరు, పుల్‌కల్ మండ లాల ట్రాన్స్‌కో ఏఈఈలు సాయిరాఘవ, ప్రసాద్, లైన్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, వంశీచంద్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, లైన్‌మెన్లు వెంకట్, అంజయ్య, అనిల్‌కుమార్, ఆపరేటర్లు రాజు, భద్రయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

నిజాంపేట్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

చెట్లను తాకుతున్న విద్యుత్ వైర్లు

మండలంలో విద్యుత్ వైర్లు చెట్లకు తగులుతుండడంతో షార్ట్ సర్క్యూట్ ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో చెట్లకు కరెంటు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున, ప్రమాదం జరగకముందే విద్యుత్ అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. వెంటనే చెట్ల కొమ్మలను తొలగించాలని లేదా వైర్లకు ప్లాస్టిక్ పైపులు అమర్చి ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజ్‌లోని వివిధ ప్రాంతాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో గ్రేటర్ తొలి మేయర్ బండ కార్తీకరెడ్డి సద్దుల బతుకమ్మ వేడకల్లో పాల్గొన్నారు. కొద్దిసేపు మహిళలతో బతుకమ్మ ఆడుతూ, పాడుతూ సందడి చేశారు.

ఈస్ట్ మారేడ్‌పల్లిలో...

కంటోన్మెంట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: సద్దుల బతుకమ్మను పురస్కరించు కొని సోమవారం రాత్రి మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్‌కాలనీ, రైల్ నిలయం అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో ఆడుతూ, పాడుతూ సందడి చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కొనసాగడం అభినందనీయమన్నారు.

గుర్రం జాషువా సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం

చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:

గుర్రం జాషువా హరిచంద్ర నాటకం కాటికాపరి పద్యాలతో గ్రామీణుల హృద యాలలో కొలువైయున్నారని విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ బూర్గుల మధు సూదన్‌రావు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభ కళాదీక్షితులు కళావేదిక నందు గుర్రం జాషువా జయంతి సందర్భంగా కవిసమ్మేళనం గుర్రం జాషువా సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ కొండూరు హరి నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి మాట్లాడుతూ గుర్రం జాషువా గారి సాహిత్యమే ఆయన గొప్ప సాహిత్యకారులు అనడానికి నిదర్శమని తెలిపారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ గుర్రం జాషువా సాహిత్యంలో జాతీయాభిమానం, సంఘ సంస్క రణల అభిలాష వీరి రచనల్లో వెల్లివిరుస్తాయి. వీరు ఎనిమిది నాటకాలు, మూడు నవలలు, ఏడు కండ కావ్యాలు రచించారని వివరించారు. సూళ్లూరుపేట నుండి విచ్చేసిన కళాకారులకు ఖినృత్యలక్ష్మికి అవార్డుతో సత్కరించారు. అనంతరం గుర్రం జాషువా సాహిత్య పురస్కార గ్రహీతలు తాళ్లూరి మయూరి, దుబ్బా భాస్కర్, పి.పద్మావతి, మార్గం రాజేష్, నక్క కుమారస్వామి, ఎమ్.శంకర్, షేక్ మస్తాన్ వలి, లయన్ మేడిశెట్టి వెంకటేశ్వర్లులను శాలువా, జ్ఞాపిక, మెడల్, ప్రశంసాపత్రం, దండ, కిరీటదారణ తో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రాధ కుసుమ, కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ ఎస్.రామచంద్ర రావు, అరుణ జ్యోతి, నాట్యగురువులు గిరిజ నాగలక్ష్మి, సౌందర్య, లలితశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలలో పాల్గొన్న కాటా సుధారాణి తదితరులు

దోమడుగులో వైభవంగా దేవి నవరాత్రి పూజలు

పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్

గుమ్మడిదల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గుమ్మడిదల మున్సిపాలిటీ దోమడుగు వార్డులో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత అవతారాన్ని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపం నిర్వాహకులు గోవర్ధన్ గౌడ్ కుటుంబ సమేతంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధా రాణినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ రావు, మద్ది వీరారెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సద్ది విజయభాస్కర్ రెడ్డి, తులసీదాస్,సురభి కుమార్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చంద్రా రెడ్డి, మల్లేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేస్తా

చిన్నకోడూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండలంలోని శ్రీదేవి శర న్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చంద్లాపూర్, మాచాపూర్, గంగాపూర్, విఠలాపూర్, ఎల్లాయిపల్లి, రంగాయిపల్లి, కిష్టాపూర్,అల్లీపూర్, మైలారం, కమ్మర్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకోని వంగ రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేస్తానని ఆయన తెలిపారు. అమ్మవారి శోభాయాత్రలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కుంభాల చంద్రశేఖర్, పడిగె లింగం ముదిరాజ్, యూత్ సభ్యులు గాజుల శేఖర్, వడ్లకొండ శేఖర్, సుంచు నరసింహులు, గాజుల బాబు, స్వామి, కృష్ణారెడ్డి, మహిళలుత తదితరులు ఉన్నారు.

దసరా ఉత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలి

చేర్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: అక్టోబర్ 2న నిర్వహించే దసరా ఉత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఉత్సవ నిర్వాహకులు గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ సూచించారు. మంగళవారం పట్టణంలోని గ్రామ పెద్దలు, అన్ని కులసంఘాల వారితో సమావేశం నిర్వహించిన సంద ర్భంగా కాంతికృష్ణ మాట్లాడుతూ దసరా రోజు సాయంత్రం 4 గంట లకు గ్రామదేవత గడిమైసమ్మ(బొడ్రాయి) వద్ద సంప్రదాయంగా వస్తున్న ఆయుధ పూజ అనంతరం గుడిచెరువు శమీపూజ నిర్వహించడం జరుగు తుందని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు,ప్రజలు సహకరించా లని కోరారు. సమావేశంలో ఉపేందర్‌రావు,ఆముదాల మల్లారెడ్డి, ఆవుశర్ల యాదయ్య, పాల లక్ష్మినారాయణ, ఆడెపు చంద్రయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, ముస్త్యాల బాల్‌నర్సయ్య, పూర్మ ఆగంరెడ్డి, మంచాల చిరంజీవులు, మల్లిగారి యాద గిరి, యాట యాదగిరి, బండి సుదర్శన్, తాడెం వెంకటయ్య,జహంగీర్, మెర్గోజు లక్ష్మినారాయణ, తుమ్మలపల్లి సంజీవులు, హరికిషన్ పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి దేవాలయానికి 35 కిలోల వెండి బహుకరణ

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కూకట్‌పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయంలోని శ్రీ గోదా దేవి అమ్మవారి ఆలయం ద్వారాలకు వెండి తొడుగులు చేయించుటకు సుమారు 35 కిలోల వెండిని రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మి దంపతులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో దేవస్థానం కార్యనిర్వాణాధికారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగా రావు, మాజీ చైర్మన్ నాయినేని శ్రీనివాసరావు, (తులసి) గొట్టిముక్కుల పెద్ద భాస్కర రావు, నరహరిశెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలను తొలగించడం దుర్మార్గం : సిందం శ్రీకాంత్

కెపిహెచ్బి కాలనీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుక మ్మ, దసరా పండుగనీ పురస్కరించుకొని నిజాంపేట్ రోడ్, జెఎన్టియు వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం దుర్మార్గం అని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు పక్కనే ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించక పోవడం విడ్డూరమని అన్నారు. కొందరు స్వార్థ కబ్జాకోర్ రాజకీయ నాయకుల అడుగులకు మడుగులో త్తుతున్నట్టు వారి సూచనల మేరకు కేవలము బి.ఆర్.ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం అధికారులకు తగదని ఆయన సూచించారు. బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్ మీద ఎన్నికై ప్రజలను మోసం చేసి భూ దందాలు చేసుకోవడానికి పార్టీ మారిన కొందరు కబ్జాకోర్ నాయ కులు చేస్తున్న కుట్రలో భాగంగానే ఫ్లెక్సీలు తొలగించారని ఆగ్రహం వ్య క్తం చేశారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్టు బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి ఇప్పుడు ద్రోహుల వలె బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించడం అంటే వారి దిగజారు దుతనంకి నిదర్శనం అని సిందం శ్రీకాంత్ తీవ్రంగా ఆక్షేపించారు.

బండ్లగూడలో వీధి వ్యాపారుల ఉపాధిని పరిశీలించిన ఢిల్లీ బృందం

నార్సింగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో కోనసాగుతున్న వీధి వ్యాపారుల ఉపాధి మార్గాలను ఢిల్లీ బృందం మంగళవారం పరిశీలించింది. వీధి వ్యాపారులకు ప్రభుత్వం ఏ తీరుగా సహకారం అందిస్తుంది? వీధి వ్యాపారుల ఉపాధి మార్గాలు పెరిగాయా? వంటి విషయాలపై ఆరా తీశారు. పలువురు వీధి వ్యాపా రులతో, అధికారులతో అడిగి సమాచారం సేకరించారు. అనంతరం ఏర్పా టు చేసిన సమావేశంలో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నిష్ణాతురాలు ఈషాత్రివేది, జెడి ఫల్గుణ్ కుమార్‌లు మాట్లాడుతూ వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును వివరిం చారు. బ్యాంకుల ద్వారా ఋణాలను ఇప్పించి వీధి వ్యాపారులను ప్రోత్స హిస్తున్నామని, వారి కుటుంబ పోషణను మెరుగు పర్చుకునేందుకు స హకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు శరత్ చంద్ర, కృష్ణమోహన్‌రెడ్డి,ఎఎంసి మురళీమోహన్, ప్రత్యేక అధికారి శ్రీధ ర్,ఎస్ఎంసి చైతన్య,డిఎంసి ఇందిర,టిఎంసి శ్రీలత, ఆర్‌పిలు పాల్గొన్నారు.

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన విద్యాసరస్వతి అమ్మవారు

వర్గల్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీవిద్యాధరి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం శ్రీవిద్యాసరస్వతి అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండి తులు అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణ, పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పేద మహిళలకు బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని అభయ హస్తం ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేసినట్లు గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, నాచారం ఆలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, సత్య నారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు సహాయం చేయడంలో ఉన్న సంతోషం ఎందులోనూ ఉండదని అన్నారు. కార్యక్రమంలో సిద్ధి బిక్షపతి, అయిల సత్యనారాయణ, దూబకుంట మెట్రాములు, జగ్గయ్యగారి శ్రీహరి, గంగిశెట్టి వెంకటేశం, కాపర్తి వైకుంఠం, రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

పులిహోర పంపిణీ చేస్తున్న వాసవి సేవా సమితి సభ్యులు

గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త): పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం వాసవీ సేవా సమితి ఆధ్వర్యం లో మల్యాల వెంకటేశం సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, గంగిశెట్టి రమేష్, కైలాస ప్రశాంత్, సిద్ధి రామచంద్రన్, రావికంటి చంద్రశేఖర్, దొంతుల సత్యనారాయణ, జిల్లా రాములు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో నిత్యాన్నదానం

అన్నదానం చేస్తున్న దృశ్

దుర్గాదేవిగా అమ్మవారు

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: శరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా మండలపరిధి కొర్విపల్లిలోని ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు మంగళవారం దుర్గాదేవిరూపంలో దర్శనమిచ్చారు. అంబాజీపేట, మదూర్, చిన్నశంకరంపేటలో మాలధార భక్తులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పౌరహక్కులకు భంగం కలిగించొద్దు

–తహసీల్దార్ మాలతి, ఎస్ఐ నారాయణగౌడ్

పౌరహక్కులపై సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దని తహసీల్దార్ మాలతి, ఎస్ఐ నారాయణగౌడ్‌లు అన్నారు. మంగళవారం మండలపరిధి మల్లుపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కులకు భంగంకలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కులవివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్నికులాలు, వర్గాలవారు సోదరభావంతో మెలగాలని సూచించారు.

సహకార సంఘం తనిఖీ

సహకార సంఘంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏవో లక్ష్మీప్రవీణ్

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట సహకార సంఘాన్ని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులను తనిఖీచేసి, యూరియా నిల్వలను పరిశీలించారు. రైతులకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. లక్ష్మీప్రవీణ్‌వెంట సాయికిరణ్ ఉన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కిష్టయ్య

చౌటకూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా నామాల కిష్టయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కిష్టయ్యను పదోన్నతిపై చౌటకూరు తహసీల్దార్ కార్యాలయానికి తహసీల్దార్‌గా ఉన్నతాధికారులు బదిలీచేయడంతో మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇంచార్జి తహసీల్దార్‌గా సేవలు అందించిన అనుదీప్ డిప్యూటేషన్‌ను రద్దుచేశారు. ఇదిలా ఉండగా మండలపరిషత్ ఇంచార్జి ఎంపిఓగా పి.సువర్ణను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్వర్వులు జారీ చేశారు. సంగారెడ్డిమండలం ఎంపివోగా విధులునిర్వహిస్తున్న పి.సువర్ణను మండలానికి ఎంపిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. మంగళవారం సువర్ణ మండలంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు.

భవానీమాతను దర్శించుకున్న నరోత్తం

భవానీమాతను దర్శించుకుంటున్న నరోత్తం దృశ్యం

జహీరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మొగుడంపల్లి మండల పరిధిలోని ఖాంజమాల్‌పూర్‌లో కొలువున్న శ్రీ తుల్జాభవానీమాత ఆలయాన్ని మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా నరోత్తం ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, యస్ శ్రీనివాస్, ఇప్పపల్లి రాములు, శ్రీమంత్‌రావు, చెంగల్ జైపాల్, సురేష్, శిరీష్, మాణయ్య, రామారావు, పర్శరాములు, బి.శివరాం, బి.పాపన్న, బి.ఈరన్న, యం. నాగేష్, శ్రీనివాస్, జమాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ ఆఫీసర్లకు శిక్షణ శిబిరం

తహసీల్దార్ పరమేశం మాట్లాడుతున్న దృశ్యం

గుమ్మడిదల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలంలో మంగళవారం రైతువేదికలో నిర్వహించిన అధికారులకు ఎన్నికలనిర్వహణకు సంబంధించిన శిక్షణశిబిరం నిర్వహించారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ప్రొసీడింగ్ అధికారులు పాల్గొన్నారు. గుమ్మడిదల మండలానికి సంబంధించి ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు ఎలక్షన్ విధులు పడిన ప్రొసీడింగ్ అధికారులందరూ శిక్షణశిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలతహసీల్దార్ పరమేశం, మాట్లాడుతూ పంచాయతీ ఎంపిటిసి ఎన్నికలు చాలా సున్నితమైనవని, ఎంత అనుభవం ఉన్నా, అందరూ జాగ్రతగా పనిచేయాలని తెలిపారు. ఎంపిటిసి శ్రీమతి ఉమాదేవి మాట్లాడుతూ పంచాయతీ, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పివోస్ చాలా బాధ్యతతో, అందరినీ సమన్వయంచేసుకుంటూ సమష్టికృషితో పనిచేసినప్పుడు మాత్రమే ఎలక్షన్ విధులు విజయవంతంగా నిర్వహించగలం అని అన్నారు. పిఓ డైరీ, పేపర్ బ్యాలెట్ అకౌంట్, పేపర్ సీల్ ఎకౌంట్, వివరాలు జాగ్రతగానింపి తమదగ్గర ఉంచుకోవాలని తెలియజేశారు. టిఓటి ప్రసాద్, శ్రీనివాస్‌శర్మ ప్రొసీడింగ్ ఆఫీసర్ల విధుల గురించి సంపూర్ణంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండలవిద్యాధికారి రాంబాబు, ఎంపిఓ దయాకర్ రావు, మండలప్రజాపరిషత్ సిబ్బంది సుభాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

నిజాంపేట్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: నిజాంపేట్ మండలం జంబికుంటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి భూమిపూజచేశారు. ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇల్లునిర్మించుకోవాలని కోరారు. బేస్మెంట్ పూర్తయిన లబ్దిదారుల ఖాతాల్లో లక్షరూపాయలు జమచేశామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ చిత్తశుద్ధితో అందరికీ సముచిత న్యాయం చేకూర్చుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

దాదాయపల్లిలో బతుకమ్మ అడుతున్న మహిళలు

బతుకమ్మ సంబరాల్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ పుష్పనగేష్

బతుకమ్మ సంబురాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

బహుమతులు అందచేస్తున్న ఆర్యవైశ్యసంఘం సభ్యులు

చినిగేపల్లిలో బతుకమ్మ సంబురాలు

పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

అల్లాదుర్గంలో బతుకమ్మ వేడుకలు

సద్దుల బతుకమ్మ వేడుకలు

రామచంద్రారెడ్డినగర్‌లో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ ఆడుతున్న మహిళలు

టేక్మాల్‌లో...

టేక్మాల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: టేక్మాల్ మండలంలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మంగళవారం టేక్మాల్, దాదాయపల్లి, బొడ్మట్‌పల్లి గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండగను జరుపుకున్నారు. రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు.

భారతీనగర్ డివిజన్‌లో...

రామచంద్రాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: బతుకమ్మ వేడుకలను భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఆర్ఆర్‌నగర్, ఎల్ఐజి కాలనీ, బొంబాయి కాలనీ, మాక్ సొసైటీ, బిడిఎల్ కాలనీ, అన్నమయ్య ఎంక్లేవ్, ఎంఐజి సర్కిల్ ఆఫీస్, ఎఫ్ పార్క్, ఈ పార్క్, బి పార్క్‌లలో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి పాల్గొని తోటి మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడారు.

శరన్నవరాత్రి వేడుకల్లో కార్పొరేటర్ సింధు...

శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీ ఫోర్త్‌బ్యాచ్, సాయిబాబా ఆలయం ప్రాంగణంలో కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నర్ కాలనీలో...

ఉత్తమ బతుకమ్మలకు నగదు బహుమతులు...

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ సండే మార్కెట్ ఆవరణలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఊరెళ్ల లక్ష్మి తయారు చేసిన బతుకమ్మ మొదటి బతుకమ్మ (20వేల రూపాయలు)గా నిలువగా విజయలక్ష్మి బతుకమ్మ రెండవ బహుమతిని (15000 రూపాయలను), రాములమ్మ బతుకమ్మ మూడవబహుమతి(10000 రూపాయలను)ని అందుకున్నారు. 5గురు మహిళలకు పట్టుచీరలు, బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులను అందచేశారు.

రామచంద్రారెడ్డినగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఉత్తమ బతుకమ్మను తయారు చేసిన తాళ్ల నవనీతకు మొదటిబహుమతి, క్రాంతిరెడ్డి బతుకమ్మకు రెండవబహుమతి, విజయరెడ్డి బతుకమ్మకు మూడవబహుమతిని అందచేశారు.

పటాన్‌చెరులో...

పటాన్‌చెరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని సాకిచెరువుకట్టపై సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో వేలాదిమంది మహిళలు తమ బతుకమ్మలతో హాజరయ్యారు. ప్రముఖ జానపద, సంగీత గాయకుల ఆధ్వర్యంలోని బృందసభ్యులు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడారు. బిత్తిరి సత్తి హాస్యం అందరినీ అలరించింది. సాయంత్రం ఐదుగంటలకు ప్రారంభమైన సంబరాలు రాత్రి 11గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయి. అనంతరం ఉత్తమ బతుకమ్మలకు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమబహుమతి రూ.20వేలు, ద్వితీయబహుమతి రూ.15వేలు, తృతీయబహుమతి రూ.10వేలు విజేతలకు అందించారు. 10మంది మహిళలకు పట్టుచీరలు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డిల కుమార్తె, కోడలు, మనుమరాళ్లు మహిళలతోకలిసి బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్‌చెరు డిఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఐలు వినాయకరెడ్డి, లాలూనాయక్‌లు బందోబస్తును ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో...

జహీరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: ఆర్యవైశ్య మహిళాసంఘం, ఆర్యవైశ్యసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి కళ్యాణమండపంలో బతుకమ్మ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న బతుకమ్మలలో కల్వ నాగేశ్వరి బతుకమ్మ మొదటిస్థానంలో నిలిచి రూ.10వేలు, పెద్దముల రేఖ బతుకమ్మ రెండవస్థానంలో నిలిచి రూ.5వేలు సూరంపల్లి వాణి బతుకమ్మకు మూడవబహుమతిగా రూ.3వేలు అందచేస్తూ ఘనంగా సన్మానించారు. అల్లాడి నాగరేఖ, కొత్త సురేఖ, సాతెల్ల ఆధ్యలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బెజుగం రాజగోపాల్, నామ రవి కిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, ఉపాధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు, మహిళాసంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారంవార్ కల్పన, మ్యాదం పద్మ, కోశాధికారి నవనీత, కార్యవర్గసభ్యులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణంలోని పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను, కన్సోలేషన్ బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

చినిగేపల్లిలో...

న్యాల్‌కల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండలపరిధిలోని చినిగేపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామమహిళలు ఆనందోత్సాహాలతో ఘనంగాజరుపుకున్నారు. సాయంత్రం గ్రామశివారులోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

అల్లాదుర్గంలో...

అల్లాదుర్గం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంలో మంగళవారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గ్రామంలోని ప్రతివాడనుంచి మహిళలు బతుకమ్మలను పేర్చుకుని గ్రామంలోని ప్రధానకూడలికి చేరుకుని సామూహికంగా వేడుకలను సంబురంగా జరుపుకున్నారు. ఆటపాటల అనంతరం బతుకమ్మలను గ్రామ శివారులోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

నాగల్‌గిద్దలో...

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

కొల్చారంలో...

కొల్చారం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్చారంతోపాటు ఆయా గ్రామాలలో మంగళవారం సద్దుల బతుకమ్మ పండుగ సందడిగా నిర్వహించారు. బతుకమ్మలను మహిళలు వాడవాడలా ఊరేగించారు. గ్రామ కూడలిలలో బతకమ్మ పాట పాడుతూ, ఆటలాడుతూ సందడిచేశారు. అనంతరం చెరువు, కుంటలలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

గుమ్మడిదలలో...

గుమ్మడిదల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీపరిధిలో బతుకమ్మపండుగను ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు దోమడుగు, బొంతపల్లి, అన్నారం, వీరన్నగూడెం, గుమ్మడిదల మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్థులు, మహిళలు, యువతతోపాటు పెద్దలు కూడా పాల్గొన్నారు. మున్సిపాలిటీ అధికారులు నాయకులు ఈవేడుకలకు సహకారమందించి, శుభ్రత, విద్యుత్‌దీపాలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటుచేశారు. ఈవేడుక గుమ్మడిదల ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

బాధ్యతగా ఎన్నికలు నిర్వహించాలి

అధికారులకు స్థానిక ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ శంకర్

చౌటకూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా బాధ్యతగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి శంకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన చౌటకూరులోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికలు పూర్తిచేసి ప్రజల మన్ననలు అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, టివోటిలు శ్రీకాంత్‌గౌడ్, గోపికృష్ణ, సిబ్బంది మహేశ్వర్‌రెడ్డి, శైలజ, యాదగిరి పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో భవానీమాత దీక్షధారుల బోనాలు

సిర్గాపూర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని అంబేద్కర్ కాలనీ వాసులు భవానీమాత దీక్షలను తీసుకుని మంగళవారం గ్రామంలో బోనాలను ఊరేగించారు. డప్పు చప్పుళ్లతో, డోలుబాజాలు మోగిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా బోనాలను ఊరేగించారు. గ్రామంలోని ఆలయాలకు ప్రతి సంవత్సరం బొట్టు నైవేద్యం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బోనాల ఊరేగింపు తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భవానీమాత దీక్షాపరులు బోనాలను ఊరేగిస్తున్న దృశ్యం

ప్రజలను మభ్యపెడుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు

–సామాజికవేత్త డాక్టర్ కోట ధన్‌రాజ్‌గౌడ్

ఝరాసంగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం సరైన అవగాహన లేకుండా ముందుకు పోవడం సరైంది కాదని సామాజికవేత్త డాక్టర్ కోట ధన్‌రాజ్‌గౌడ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ధన్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల పట్ల, సామాజిక న్యాయం పట్ల, 42శాతం రిజర్వేషన్‌ల పట్ల, ఇద్దరికన్నా సంతానం ఎక్కువ ఉన్నవారి పట్ల రాష్ట్ర శాసనసభలో చర్చిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినా, శాసనసభలో ఏం చర్చించారో ప్రకటించకుండా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం ప్రభుత్వ అవివేకానికినిదర్శనంగా నిలుస్తోందని, ఎన్నికలను తొందరపాటుగా కాకుండా, సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని హితవుపలికారు. రాష్ట్రప్రజలు ప్రభుత్వం చేతకానితనం వల్ల అసంతృప్తితో ఉన్నారని గుర్తుచేశారు.

బిమ్‌పై పట్టు.. ప్రగతికి మెట్టు

–గీతంలో విజయవంతంగా ముగిసిన కార్యశాల

పటాన్‌చెరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బిమ్) – కేవలం త్రీడీ మోడలింగ్ మాత్రమే కాకుండా, ప్రాజెక్టు ఆసాంతం, అంటే ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలలో మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడే ప్రక్రియపై పట్టుసాధిస్తే మంచి రూపశిల్పులుగా రాణించి, అభివృద్ధిపథంలో పయనించవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో రెండుదశల బిమ్‌కార్యశాలను విజయవంతంగా నిర్వహించి, భవిష్యత్తులో ఆర్కిటెక్చర్‌కు అవసరమైన అత్యాధునిక డిజిటల్ డిజైన్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించారు. కార్యశాలను గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిఎన్ కీర్తినాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.ఆకాంక్ష ప్రియదర్శిని సమన్వయంచేశారు.

నేడు న్యాల్‌కల్‌లో ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు

న్యాల్‌కల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఈ నెల 1వ తారీఖున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్ నుంచి పద సంచాలన్ ప్రారంభమై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి శ్రీకృష్ణ కన్వెన్షన్‌కు చేరుకుని సమారోహ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు శ్రీకృష్ణ కన్వెన్షన్ నుంచి పద సంచాలన్ ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు వివరించారు.

పరీవాహక ప్రాంతవాసులు జాగ్రతగా ఉండాలి

-జాగ్రతలు సూచించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పరీవాహక ప్రాంత ప్రజలకు జాగ్రతలు సూచిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మంజీరానదీ పరీవాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. మండల పరిధిలోని గాడ్గం జన్వాడ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించి గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. గ్రామ శివారులో ప్రవహిస్తున్న మంజీర ప్రవాహాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా నారాణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి గౌడ్గం జనవాడ గ్రామాన్ని సందర్శించి మంజీర ప్రవాహాన్ని పరిశీలించారు. అధికారులకు, ప్రజలకు సబ్ కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకృష్ణ, నాయకులు సచిన్ పటేల్, గుర్నాథ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.